# బాణాపురం తండాలో ఘనంగా గిరిజనుల తీజ్ వేడుకలు

**సంప్రదాయ దుస్తుల్లో యువతుల సందడి.. గోధుమ మొలకల బుట్టలతో రంగుల ఊరేగింపు.. భక్తిశ్రద్ధలతో తీజ్ బుట్టల నిమజ్జనం**



**ముదిగొండ , నీలగిరి వార్త,జూలై 26:**

ముదిగొండ మండలం బాణాపురం తండాలో గిరిజనుల ఆరాధ్య పండుగైన తీజ్ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లంబాడీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ సందర్భంగా తండా అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల నుంచి యువతులు, మహిళలు వరకు అందరూ సంప్రదాయ బంజారా దుస్తులు ధరించి, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించుకుని వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తీజ్ పండుగలో భాగంగా యువతులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పెంచిన గోధుమ మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకుని తండా వీధుల్లో సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు. డప్పుల మోతలు, జానపద గీతాలు, కోలాటాలతో తండా వీధులన్నీ కళకళలాడాయి. ఊరేగింపును తిలకించేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తరలివచ్చారు. అనంతరం గ్రామ సమీపంలోని జలాశయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామానికి సకల శుభాలు కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతుల పంటలు పుష్కలంగా పండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ తీజ్ బుట్టలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో మహిళలు సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ భావోద్వేగంతో పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తీజ్ పండుగ లంబాడీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ ద్వారా యువతకు తమ సంస్కృతి, ఆచార వ్యవహారాలపై అవగాహన కలుగుతుందని పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా గ్రామస్థులందరూ ఐక్యంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో తండా పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బాణాపురం తండాలో జరిగిన ఈ వైభవమైన వేడుకలు గిరిజనుల ఐక్యతకు, లంబాడీ సంస్కృతి వైభవానికి నిదర్శనంగా నిలిచాయి.



## శ్రీ భద్రకాళి దేవాలయంలో శాకంబరి నవరాత్రుల్లో 12వ రోజు.

**అమ్మవారికి బలాకా, విజయామాత రూపాల్లో అలంకరణ దర్శనం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 05-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతాయజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని బలాకా గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని విజయామాత గాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన కాళీ సపర్యా క్రమంలో ద్వాదశికి అధిదేవత బలాకా, ఈ బలాకా అమ్మవారు భద్రకాళి అమ్మవారి భక్తుల యొక్క శత్రువులపై పిడుగుల వర్షాన్ని కురిపించి శత్రు నాశనం చేస్తుంది. విజయా అమ్మవారి భద్రకాళీ భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తుంది. కావున భక్తులు బలాకా అమ్మవారిని విజయా అమ్మవారిని శత్రునాశనం విజయం ప్రాప్తి కోసం ఆరాధిస్తారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# మాదాపురం నుంచి మల్లారం వరకు ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత పర్యవేక్షణ

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 26.**



ముదిగొండ మండలం, జూలై 26: ముదిగొండ మండలంలోని మాదాపురం నుంచి మల్లారం వరకు పలు గ్రామాల్లో ఓటరు నమోదు ప్రక్రియను ఆదివారం విస్తృతంగా పరిశీలించారు. బూత్ సంఖ్యలు 1, 2, 3, 4, 5, 9, 10, 13, 14, 15, 26, 27, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 52 పరిధిలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య, మండల సహాయ ఎన్నికల నమోదు అధికారి భూక్యా ధర్మ నాయక్ కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, కొత్తగా అర్హత పొందిన యువత పేర్ల నమోదు వంటి అంశాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పారదర్శకంగా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఓటు హక్కు ప్రతి పౌరుని ప్రజాస్వామ్య హక్కు అని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్లో కోటపాటికి ఘన సన్మానం



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జులై 27:**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గల ఫ్రీడమ్ పార్క్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్,మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఎస్.ఎం. అరుణ్ కుమార్, ఈఎస్ఎం అసోసియేషన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ రావు, అధ్యక్షులు సుభాని, మాజీ సైనిక్ ఉద్యోగులు హనుమంతరావు, ఎన్.రమేష్, మాజీ సైనికులు తదితరులు పాల్గొని కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ఈ సన్మానం తనకు లభించిన విలువైన గుర్తింపుగా భావిస్తున్నానని, తనను గౌరవించిన మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరుల త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

# మహేష్ హత్య కేసు ఛేదించిన పోలీసులు.

**8 మంది నిందితుల్లో ఏడుగురు అరెస్ట్.. ఒకరు పరారీలో.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఎనుమాములలో అడుప మహేష్‌ను పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన కేసును గీసుగొండ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పత్తి కుమారస్వామి అలియాస్ కుమార్‌తో పాటు మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేసి (ఒకరు పరారీలో) జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. పాత కక్షలు, రాజకీయ ప్రాధాన్యత దెబ్బతీస్తున్నాడనే అనుమానంతో నిందితులు ఈ నెల 18వ తేదీ రాత్రి పరిమళ కాలనీ రోడ్డు నంబర్-2 వద్ద మహేష్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్ర గాయాలపాలైన మహేష్ చికిత్స పొందుతూ ఈ నెల 19న రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 237/2026గా భారతీయ న్యాయ సంహిత (దీబీూ) సెక్షన్లు 61, 103(1), 308(4), 249 తీ/ష 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రత్యేక పోలీసు బృందాలు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్ విధించబడింది. కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. నిందితుల పేర్లు. 1. పత్తి కుమారస్వామి అలియాస్ కుమార్ (ప్రధాన నిందితుడు), 2. గంధం నరేష్, 3. జన్ను మధు, 4. పిట్ల శ్రీనివాస్ అలియాస్ బండి శ్రీను,5. సురేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు,6. లాసాని రాంసాయి,7. టోని సంజయ్య, 8. పోతారం శివకుమార్. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మామునూరు ఏసీపీ వెంకట్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు బాబులాల్, సుబ్బారెడ్డి, దేవేందర్, శ్రీధర్‌తో పాటు గీసుగొండ పోలీస్ స్టేషన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అభినందించారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన.

**క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టు ఘన విజయం.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టు విజయం సాధించింది. విజయవాడ లయోలా కాలేజీలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో 14 జట్లు తలపడగా ఫైనల్ కు తెలంగాణ జట్టు, కడప జట్టు చేరుకుంది. తొలత బ్యాటింగ్ చేసిన తెలంగాణ జట్టు 12 ఓవర్లలో 106 పరుగులు చేసింది. సెకండ్ ఇన్నింగ్స్ ఆడిన కడప 96 పరుగులకు మాత్రమే చేసింది. దీంతో తెలంగాణ జట్టు 10 పరుగులతో ఘన విజయం సాధించింది. తెలంగాణ జట్టు విజయంలో కీలక భూమిక పోషించిన రవికిరణ్,బొడిగె శ్రీను, మున్నా, ప్రశాంత్, శ్రీకాంత్, రామరాజు, వాజిద్, గంగాధర్, గురుప్రసాద్,రాజ్ కుమార్, గణేష్,ఇమ్రాన్, అన్వేష్, హేమంత్, షేక్ రఫీ, ఆనంద్, రామారావు, గణేష్,అన్వేష్ రెడ్డి, ల అద్భుత ప్రదర్శనతో టోర్నీ గెలుపొందారు..

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ కు. ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు బాహుకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ మరియు రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "తెలంగాణ ఆరోగ్య సంరక్షణ విధానంపై రాష్ట్ర స్థాయి సదస్సు" ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డ్స్ లో ముఖ్య అతిథులు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రామచందర్ రావు , రాజ్యసభ సభ్యులు శ్రీ లక్ష్మణ్ , శాసనసభ్యులు శ్రీ రాకేష్ రెడ్డి, డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బూర నర్సయ్య గౌడ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి శ్రీ మురలీధర్ రావు పాల్గొన్నారు. రాష్ట్రంలోని సుమారుగా 500 మంది డాక్టర్లు హాజరైన ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ. పలు డాక్టర్లకు అవార్డ్ ప్రధనోత్సవం లో ముఖ్య అతిథులతో కలిసి వెంకటరమణ పాల్గొనడం జరిగినది. ఈ అవార్డ్ కు డాక్టర్ వన్నాల వెంకట రమణ ని కూడా ఎంపిక చేసి, అవార్డును ముఖ్య అతిథులు చేత బహుకరించడం జరిగినది.

## 42,43 డివిజన్లోని శ్రీ సాయి నగర్ కాలనీలో.

**శ్రీ దత్త ఫిజియోథెరపీ క్లినిక్ ప్రథమ చికిత్స వైద్యశాల ఆధ్వర్యంలో. మెగా ఉచిత వైద్య శిబిరం.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఆదివారం 42, 43 డివిజన్లో లోని శ్రీ సాయి నగర్ కాలనీలో శ్రీ దత్త ఫిజియోథెరపీ క్లినిక్ ప్రథమ చికిత్స వైద్యశాల శ్రీ దత్త మెడికల్ స్టోర్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ా౩త్మీష్ఞ చేశారు. వైద్య శిబిరంలో వందమంది పైగా కాలనీ వాసులకు బిపి షుగర్ బ్లడ్ టెస్ట్ లు ఉచితంగా నిర్వహించి వైద్యపరంగా తీసుకోవలసిన తగు సూచనలు సలహాలు తెలియజేశారు . ఈ వైద్య శిబిరంలో కాలనీ సొసైటీ బాధ్యులు రామానుజన్ జగదీశ్వర్,మెంతుల వెంకటేశ్వర్లు, బండారి సోమయ్య, అనుమాండ్ల రమేష్, ఎదులాపురం మురళి, 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాడుగుల రాజ్ కుమార్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంజేడు ముసలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న.

**బిజెపి పర్వతగిరి మండల ఉపాధ్యక్షుడు తొర్రి లక్ష్మణ్ యాదవ్, బిజెపి పార్టీ శ్రేణులు .**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




ఆదివారం ఏనుగల్లు గ్రామం తొర్రి లక్ష్మణ్ బిజెపి పర్వతగిరి మండల్ ఉపాధ్యక్షుడు యాదవ్ నర్సంపేట దగ్గర గుంజేడు ముసలమ్మ దర్శనం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్, గ్రామ ఉపసర్పంచి కాని గంటి విజయ్ కుమార్, గ్రామ వార్డు నెంబర్లు నాగేల్లి స్వరూప యాకయ్య, రావుల రాధిక లింగస్వామి, కానుగంటి సృజన సంతోష్, పూలమ్మ కుమారస్వామి కాంటెస్ట్ శీలం నాగరాజు, రావుల అంజయ్య, గడ్డం లింగమూర్తి, దేశ రాము కాగితాల రమేష్,వాసుదేవ్ రాజు, పెల్లి రమేష్, వక్కల రాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముర్షద్ దర్గా ఉర్సు ఉత్సవాలో ఎమ్మెల్యే

**తాండూరు, జూలై 26 :**



తాండూర్ పట్టణంలోని ముర్షద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం దర్గా ను సందర్శించారు. ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డా. ఒంటేరు రవీందర్ అకాల మరణం.

## కుటుంబానికి న్యాయం చేయాలి.

### కాకతీయ విశ్వవిద్యాలయం, కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో దశాబ్దాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఉద్యోగ భద్రత లేక, తీవ్ర మానసిక ఒత్తిడి మధ్య విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాలు, ఉన్నత విద్యా శాఖ విశ్వవిద్యాలయాల నిర్లక్ష్యం వల్ల వేలాది మంది అధ్యాపకుల జీవితాలు అభద్రతలో కొనసాగుతున్నాయి.

ఈ క్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య వ్యాపార నిర్వహణ విభాగంలో 20 సంవత్సరాలకు పైగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందించిన, ఉన్నత విద్యార్హతలు కలిగిన డా. ఒంటేరు రవీందర్ అకాల మరణం అధ్యాపక లోకాన్ని తీవ్రంగా కలచివేసింది. కుటుంబ పరిస్థితి డా. రవీందర్ మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభంలో ఉంది. ఆయనకు 5వ తరగతి చదువుతున్న కుమారుడు, 9వ తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారాన్ని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

డా. రవీందర్ భార్య కూడా అదే విభాగంలో పార్ట్‌టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాలి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఆమెకు ఇప్పటికే బోధనా అనుభవం ఉండటం వల్ల ఆమెను శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించడం పరిపాలనాపరంగా కూడా సులభమైన, న్యాయబద్ధమైన నిర్ణయం.

మా ప్రధాన డిమాండ్లు

1. మానవతా ప్రాతిపదికన నియామకం డా. ఒంటేరు రవీందర్ భార్యను, ప్రస్తుతం పనిచేస్తున్న అదే విభాగంలో శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెంటనే నియమించాలి. 2. ఆర్థిక సహాయం వారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, ఇద్దరు చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రత్యేక సహాయం ప్రకటించాలి. 3. కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో 20 సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి.మా విజ్ఞప్తి డా. రవీందర్ భార్యకు శాశ్వత ఉద్యోగం కల్పించడం, ఆయన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుంది. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నాము.

# కార్గిల్ దివస్, 136 వ ప్రధాన మంత్రి మాన్ కి బాత్ మోడీ గమనసులో మాట కార్యక్రమం పాల్గొన్న. డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నేడు హైదరాబాద్ లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని వార్డు నంబర్ : 3, పోలింగ్ బూత్ 68 లో అఖిల భారత పూర్వ సైనిక్ సేవ పరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్గిల్ దివస్ కార్యక్రమం లో 136 వ ప్రధాన మంత్రి మాన్ కీ బాత్ మోడీ మనసులో మాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఎంపీ ఈటెల రాజేందర్ హాజరయ్యారు వారితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మంది ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ గ, గువ్వల బాలరాజు , విశ్రాంత కాల్నాల్ సైనికులు,రాష్ట్ర పార్టీ నాయకులు, పదధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఆదుకున్న శ్రీశ్రీశ్రీ భగవాన్ సాథ్ చారిటబుల్ ట్రస్ట్

## నేనావత్ ద్వాలి మృతి వాలి మృతికి సంతాపం

## కుటుంబ సభ్యులకు సానుభూతి ఆర్థిక సాయం అందజేత

## మనవడు మనవరాలికి

## 5000 రూపాయలు ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్ రాము చౌహాన్ అందజేత





చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన నేనావత్ ద్వాలి (80) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీశ్రీశ్రీ భగవాన్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ అడిషనల్ కలెక్టర్ రిటైర్డ్ ఎస్ .మోతిలాల్ శ్రీ శ్రీ శ్రీ భగవాన్ సాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్. రాముహాన్ తో పాటు పలువురు ఆమె భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనేనావత్ ద్వాలి భర్త, కొడుకు కోడళ్ని కోల్పోయి ఎంతో ఇబ్బందులకు గురైందని ఆమె చివరి ఊపిరి వరకు తన కుటుంబం లోని మనవడు మనవరాలు కోసం పరితపిస్తూ జీవించిందని తెలిపారు. నేడు ఆమె మృతి తో మనువడు మనుమరాలు దిక్కయ్యారని తెలిపారు. ఆస్తులు ఎన్ని ఉన్నప్పటికీ ఆత్మబంధువులు లేని లోటు ఎవరూ తీర్చలేరని కుటుంబ వ్యవస్థలో బిడ్డ కొడుకు కోడలు మనవడు మనవరాళు మాత్రమే మన వెంట ఉంటారని ఆయన తెలిపారు. ఆమె ఒంటరి మరణాన్ని తట్టుకోలేకపోతున్నామని ఏది ఏమైనా శ్రీ శ్రీ శ్రీ భగవాన్ సాద్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఆమె దహన సంస్కారాలలో పాల్గొని చివరి వరకు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నవారు కన్వీనర్ రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ఎస్ ఎస్ మోతిలాల్, ఎల్ఐసి మలక్పేట మలక్ పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్, ఫౌండర్ ఎస్ రవి ప్రెసిడెంట్ ఎస్ పాపా నాయక్, ట్రెజరర్ ఎస్ నరేందర్, ఎస్. రాందాస్ ,ఎస్. శైలజ, వి . వశ్య నాయక్, వి .చిన్న నాయక్, ఏం. పీకా నాయక్, ఎన్. లచ్చియా నాయక్, ఎన్. జగన్ నాయక్ (హెచ్ వై డి ), ఎస్ రాజేంద్రప్రసాద్ ,ఎస్. సేవ్య, గ్రామ సర్పంచ్ విజయరాములు, మాజీ ఎంపిటిసి పార్వతీ చందు నాయక్ ,ఎస్. నగేష్ ,కే. గమ్య, కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్, కే. లక్ష్మణ్ నాయక్ ,ఎన్. లక్ష్మణ్ నాయక్, ఎల్ఐసి డివో లిమ్యా నాయక్, రామ్ కోటి ,దేవా, జ్ఞామీ, రత్యాలాల్, శంకర్ నాయక్, హర్యానాయక్ ( పులిచెర్ల), పాపా నాయక్ , శీను నాయక్, చెన్నా నాయక్ , సుభాష్ నాయక్, లాల్నాయక్ (పోలేపల్లి), తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ కాలనీలో దేవా వైద్యశాల ఆధ్వర్యంలో. ఉచిత మెగా హెల్త్ క్యాంప్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు వలన పేద ప్రజలకు ఉచితంగా వైద్య సహాయం లభిస్తుందని, లెనిన్ నగర్ ప్రాంతంలో ఈ హెల్త్ క్యాంప్ ను నిర్వహించిన దేవా హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని 42వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

ఆదివారం రోజున వరంగల్ జె.పి.ఎన్ రోడ్ లోని దేవా హాస్పిటల్ ఆధ్వర్యంలో 42 వడివిజన్ లోని లెనిన్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ పేద ప్రజల కొరకు ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో ఈ ప్రాంత వాసులు పాల్గొని వైద్యుల చేత తగిన పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

ఈ వైద్య శిబిరంలో ఎం.డి. జనరల్ ఫిజీషియన్ డా. దేవ విశాల్ రాజ్, ఎం.డి. పీడియాట్రిక్ స్పెషలిస్ట్ డాక్టర్ దేవ సహస్ర రాజ్ ఆధ్వర్యంలో పిల్లలు, పెద్దలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు, దేవ హాస్పిటల్ యజమాని దేవ మహేందర్, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చింతపట్ల కమలాకర్, గుంటి కుమార్, అభివృద్ధి కమిటీ నాయకులు మోర రాకేష్, పలకపాటి శ్రీనివాస్, పూల రాజేందర్, రాయబారపు అశోక్, జడ కుమార్, సిహెచ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల ప్రవీణ్, పాలకుర్తి సుమన్, మజ్జిగ తిరుమల్, ఆర్.పి. అనిత తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు కొన్ని అంతస్తులకి అదనపు అంతస్తుల భవనాలు లెక్క లేనన్ని..

# చోద్యం చూస్తున్న జి హెచ్ ఎం సి అధికారులు..

## సీజంగ్ పేరుతో ఫిర్యాదు దారులకళ్ళు గప్పి నిర్మాణాలు పూర్తి..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :





శేరిలింగంపల్లి 49 సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అనుమతికి మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్న వారు ఇచ్చే ముడుపులు తీసుకొని చేతులు దులుపు కున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇక ఇది తమ పని కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటివి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోనీ రాఘవేంద్ర కాలని, రాజరాజేశ్వరి కాలని, శ్రీరామ్ నగర్ ఏ.బి.సి బ్లాకులు, గచ్చిబౌలి, అంజయ్య నగర్, రోలింగ్ హిల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని ప్రాంతాల్లో.అక్రమ నిర్మాణాల దారులకు అండగా నిలుస్తున్న అధికారుల పై నిఘా ఉండాలని ప్రజలు అంటున్నారు. ఇలాంటి అడ్డదారిలో డబ్బులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంత బహిరంగంగా నిర్మాణం జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.తాజా మాజీ కార్పొరేటర్ బంధువు, మరికొందరు అనుచరులు అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టినా చర్యలు ఉండవు.ఎందుకంటే మా వెనకాల ప్రజాప్రతినిధి ఉన్నాడనే భరోసా నో లేక అధికారులు ఏమి చేయ లేరు అనే ధీమా తెలియదు కానీ అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు.

**మమ్మేల్నెవరు ఆపేది..**

ఏది చేసినా ? ఎంత చేసినా మమ్మేల్నెవరురా ఆపేది అంటూ ఓ సినిమా పాటను తలపించే విధంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఎన్నో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పిర్యాదులు చేసిన ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడంలో ఎన్ని లక్షలరూపాయలు చేతులు మారుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేస్తే తప్పా వీరికి అడ్డుకట్ట వేయలేరని సాధారణ ప్రజలు పేర్కొంటున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం లో కింది స్థాయి సిబ్బంది బిల్డర్ లకి లోపల పనులు లేట్ గా చేసుకున్న బయట ప్లాస్టింగ్ పనులు చేసుకుని సున్నలేసుకొండనీ సలహాలు ఇవ్వడం గమనార్హం..

**అన్ని ఆటంకాలే ....**

కాలనీల్లో మౌళిక వసతులు అంటే రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు పైపులైన్ లు వేయడం కోసం అక్కడ నివసిస్తున్న ప్రజలను అంచనా వేస

పైప్ లైన్లు వేస్తారు. కానీ ఇలా అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టడం వల్ల జనాలు పెరిగిపోవడం తో వేసిన డ్రైనేజీ, త్రాగు నీరు సరిపోవడం లేదు. నిర్మాణ సామాగ్రి ఇసుక, కంకర, సిమెంట్ తీసుకువచ్చిన భారీ వాహనాల వల్ల రోడ్లు పడవుతున్నాయి. దీంతో ప్రజలు ట్రాఫిక్ జామ్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నిత్యం పొంగి పొర్లి తీవ్ర దుర్గంధం వల్ల ప్రజలకి అసౌకర్యంగాను , అనారోగ్యం కి కూడా గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యల కి ఉపక్రమించపోతే ఫిర్యాదుదారులు పై అధికారుల దృష్టి కి తీసుకెలతాము అని తెలిపారు.

# వానల కోసం గ్రామదేవతలకు జలాభిషేకాలు

ప్రత్యేక పూజలు.. బతుకమ్మలతో మహిళల సందడి

గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, జులై 26:



వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని గట్టుప్పల్ మండలం కమ్మగూడెం గ్రామంలో ఆదివారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ ఆలయంలో దేవతలకు అలంకరించి ఆలయ అర్చకులు అశోక్ పంతులుగారి వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కొబ్బరికాయలు, పండ్లు, పూలతో ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. చెరువులు, కుంటలు, వాగులు నిండి భూగర్భ జలాలు పెరగాలని, తాగునీటి సమస్యలు తొలగిపోవాలని వేడుకున్నారు. పశువులకు మేత, తాగునీరు సమృద్ధిగా లభించి గ్రామంలో సుఖశాంతులు, సస్యశ్యామలం నెలకొనాలని అమ్మవారిని కోరారు.పూజల అనంతరం మహిళలు ఆలయ ప్రాంగణంలో బతుకమ్మలు ఆడి భక్తిగీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. గ్రామంలో మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండితే వచ్చే ఏడాది మరింత వైభవంగా అమ్మవారికి ఉత్సవాలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు సాలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీను, మాధగాని వీరేశం, వార్డ్ మెంబర్ శేఖర్, కొత్త యాదయ్య, జోగు జనార్ధన్, మెరుగు రమేష్ , వెంకటేష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ పునర్నిర్మాణానికి ఇది తొలి అడుగు.

## మారమోని శ్రీశైలం యాదవ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత నెలకొల్పే దిశగా ఒక కీలక పరిణామమని ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న అవకతవకలు, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన ఘటనలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన నిరంతర ఉద్యమానికి ఈ పరిణామం ఒక విజయంగా నిలిచిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఐక్యత, పట్టుదల, ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటం ముందు కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి రావడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు.

దేశ భవిష్యత్తును నిర్మించేది విద్యా వ్యవస్థ. అలాంటి పవిత్రమైన వ్యవస్థలో ప్రశ్నపత్రాల లీకేజీలు, అవినీతి, నిర్లక్ష్యం వంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల కష్టాన్ని, తల్లిదండ్రుల ఆశలను దెబ్బతీసే ప్రతి అక్రమానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, యువతకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తి దేశ ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూర్చిందన్నారు.ఇకపై దేశంలో కానీ, రాష్ట్రాల్లో కానీ ఏ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీ జరిగినా సంబంధిత అధికారులపై, బాధ్యత వహించే మంత్రులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. బాధ్యులపై వేగవంతమైన విచారణ జరిపి, చట్టప్రకారం కఠిన శిక్షలు విధించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అలాగే దేశవ్యాప్తంగా నిర్వహించే పోటీ పరీక్షల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రశ్నపత్రాల భద్రతను మరింత బలోపేతం చేయాలని, స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి పారదర్శకతతో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థుల ప్రతిభకు మాత్రమే ప్రాధాన్యత లభించేలా, అవినీతి మరియు అక్రమాలకు పూర్తిగా తావులేని విద్యా వ్యవస్థను నిర్మించడమే నిజమైన సంస్కరణల లక్ష్యమని ఆయన అన్నారు. దేశ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.. వి. జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి, జులై 26:



“ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఓటును పరిరక్షించుకోవాలి” అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు.

శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఏ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త, ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడానికి సహకరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దొర్నాల రవికుమార్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, నడి మింటి కృష్ణ, రాచ మల్ల భాస్కర్ గౌడ్, రవీందర్ రెడ్డి, కె. రాంబాబు, సి. సురేష్, నవీన్ నేత, శ్రీకాంత్ రాయికోటి, రాజారెడ్డి, బి. శ్రీకాంత్, సత్యరాజ్, రాఘవేంద్ర, నరసింహ, మల్లేష్, పాండు, ప్రశాంత్, భరత్, వాసు, హీరా వర్ధన్, ఓంకార్ , జి హెచ్ ఎం సి సూపర్వైజర్ రమేష్ కుమార్, బండి రామకృష్ణ గౌడ్,పుష్ప, కావేరి, సుజాత, పావని,అనిత, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు కే. రంగరాజు ముదిరాజ్‌కు ఘన సన్మానం





ఈ సందర్భంగా కే. రంగరాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు సహా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి యాదవ్, కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాఘవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ ముదిరాజ్, సర్పంచులు శ్రీనివాస్ ముదిరాజ్, ఆంజనేయులు, అనిత ముదిరాజ్, దుర్గయ్య ముదిరాజ్, బీసీ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలియజేసిన నవాబుపేట్ మండల ముదిరాజ్ ల సంఘం అధ్యక్షులు రాఘవేందర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలోని నీ లక్ష్మారెడ్డి గార్డెన్‌లో ఆదివారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు కే. రంగరాజు ముదిరాజ్‌కు నవాబుపేట్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు.



# విశ్వనాథ్‌పూర్ వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు

**- అక్రమ ఇసుక టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు**

**తాండూరు, జూలై 26 :**




యాలాల మండలం విశ్వనాథ్‌పూర్ వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. యాలాల మండలంలోని విశ్వనాథ్‌పూర్ వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు, తరలింపు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో కొందరు ప్రజాప్రతినిధుల అనుచరవర్గం ప్రమేయం ఉందని గ్రామస్తులుఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి నిష్పక్షపాత విచారణ చెప్పాట్టాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, గనుల శాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే ఈ అక్రమ ఇసుక తవ్వాకాలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులెవ్వరైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు అసత్యమైతే వాటిపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

ప్రజల సహజ వనరుల పరిరక్షణలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి, ఈ వ్యవహారంపై వెంటనే స్పందించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక టిప్పర్లను ఆడుకుని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

## నవాబుపేట్ మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



నవాబుపేట్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలను అప్పగించిన మండల నాయకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను షా యశక్తులా నిర్వర్తిస్తూ మండలంలోని ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామా వెంకటరెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొండల్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య అలాగే పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఉపసర్పంచ్ లందరికీ గోపాలకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికతో మండల ఉపసర్పంచ్ ల మధ్య సమన్వాయం పెరిగి గ్రామాల అభివృద్ధికి మరింత కృషి జరిగేలా కృషి చేస్తానని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాండూరు నడిబొడ్డున అక్రమ లేఔట్ దందా

**- చదరపు గజం 15వేల పై మాటే**

**- అక్రమ లేఔట్ లో జోరుగా కొనసాగుతున్న నిర్మాణాలు**

**- మామూళ్ల మత్తులో ప్రభుత్వ యంత్రాంగం**

**- మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న అక్రమ లేఔట్ ను అడ్డుకోని అధికారులు**

**తాండూరు, జూలై 26 :**





తాండూరు పట్టణ నడిబొడ్డున అక్రమ లేఔట్ దందా కొనసాగుతుంది. తాండూరు పట్టణంలోని కొనసాగుతున్న సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. తాండూరు పట్టణ కేంద్రంలో అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. తాండూరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధులు ఆలసత్వం కారణంగా అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సర్వే నంబర్ 4లో అక్రమ లేఔట్ లో నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసి చూడనట్లు వివరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాండూరు పట్టణ కేంద్రంలోని అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి మామూళ్ల మత్తులో పడి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్న పట్టించుకోకపోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. పట్టణ కేంద్రంలో 4 ఎకరాల పైగా ఉన్న అక్రమ లేఔట్ లో జోరుగా ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్న మున్సిపల్ శాఖ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తాండూరు మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఉన్న సర్వే నంబర్ 4 ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నే లేఔట్ గా మార్చారు. ప్రభుత్వం నుండి లేఔట్ మార్చేందుకు భూమిలో పది శాతం పార్కులకు కేటాయించాలి. పట్టణంలో లేఅవుట్ చేయాలంటే అధికారుల నుండి కానీ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అధికారి నుండి గాని రెండున్నర ఎకరాల కంటే ఎక్కువ ఉంటే డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ కంట్రీ నుండి అనుమతులు పొందాలి కానీ తాండూర్లో అలాంటివి ఏమీ తీసుకోకుండానే అక్రమార్కులు ఇష్టారాజ్యంగా లేఅవుట్లను చేసి అమ్మేశారు. రోడ్లు పార్కులు ఏర్పాటు చేయాలి కానీ అవి ఏమీ లేకుండానే రియల్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా లేఔట్ పనులను చేసి అమ్మేస్తున్న ప్రభుత్వ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్న అధికారులు మాత్రం చూసి చున్నట్లు వివరిస్తున్నారు. తాండూరు పట్టణ నడిబొడ్డున అక్రమ లేఔట్ లో భవన నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి అక్రమ లేఔట్ లపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ఆపాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నవాబుపేట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గోపాలకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

**ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య కృషితో నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి మండల సర్పంచుల అధ్యక్షులు కొండల యాదవ్ ఇరువురి చేతుల మీదుగా ఉప సర్పంచుల అధ్యక్షుడుగా గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేసిన**
**మండల ఉప సర్పంచుల ఉపాధ్యక్షులుగా. బి నాగిరెడ్డి**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కుమ్మరిగూడ గ్రామ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల ఉపసర్పంచులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్లుగా గంగ్యాడ గ్రామానికి చెందిన భానూరి హరీశ్వర్ రెడ్డి, ఎల్లకొండ గ్రామానికి చెందిన పెంటని రామచందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పులుమామిడి గ్రామానికి చెందిన బి. నాగిరెడ్డి, మినేపల్లి కలాన్ గ్రామానికి చెందిన అంజయ్య యాదవ్ నియమితులయ్యారు.

ప్రధాన కార్యదర్శులుగా మూలమాడ గ్రామానికి చెందిన ఎం. శ్రీనివాస్ యాదవ్, కడిచర్ల గ్రామానికి చెందిన ప్రభావతి, చించల్‌పేట్ గ్రామానికి చెందిన బాలరాజ్, గుల్లగూడ గ్రామానికి చెందిన బావగోని మహేందర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా వట్టిమినేపల్లి గ్రామానికి చెందిన ఎన్. సురేందర్ రెడ్డి, యావపూర్ గ్రామానికి చెందిన ఎన్. శివనీల, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టి. మల్లేష్ ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన వి. పార్వతమ్మ రాములు, యావపూర్ గ్రామానికి చెందిన ఎం. లక్ష్మి, చిట్టిగిద్ద గ్రామానికి చెందిన అనసూయ, గేటువనంపల్లి గ్రామానికి చెందిన బాలరాజ్, మమ్మదాన్‌పల్లి గ్రామానికి చెందిన అనంతయ్య నియమితులయ్యారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సభలో పాల్గొన్న నాయకులు అభినందించి, మండలంలోని ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో., వట్టి మీనేపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కరణం రఘు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,అనంత రాములు, సర్పంచులు దాన నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్, నాయకులు పాండురంగారెడ్డి, యాదగిరి, ప్రసాద్,మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఊరూరా విస్తృత స్థాయిలో జలసిరి కార్యక్రమాలను చేపట్టాలి






## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘తెలంగాణ జలసిరి’ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు, డీ.ఆర్.డీ.ఓలు, జెడ్పీ సీ.ఈ.ఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో, ఎం.పీ.డీ.ఓలతో మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీ.ఈ.ఓ దివ్యదేవరాజన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వీబీజీ రామ్–జీ (ఎదీ+−=ూవీ−+) పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విరివిగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. గ్రామ సభలను నిర్వహిస్తూ ఈ పనుల ఆవశ్యకత గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వీబీజీ రామ్–జీ పథకం కింద ఇంకుడుగుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విరివిగా జలసిరి కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ పనుల పరిశీలన కోసం మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏ.ఈ, పంచాయతీరాజ్ ఏ.ఈ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.ఓ, ఏ.పీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసి, వారి అధ్వర్యంలో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతీచోట పండగ వాతావరణంలో జలసిరి కార్యక్రమాలు అమలు జరగాలని, ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కూలీలకు చేతినిండా పని కల్పిస్తూ, పనిదినాల లక్ష్యాన్ని సాధించడంతో పాటు నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని హితవు పలికారు. వీబీజీ రామ్–జీ పథకం కింద 318 రకాల పనులను చేపట్టవచ్చని, అయితే ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో చర్చించుకుని చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా నిలువాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ఎన్ వై గిరి, జెడ్పీ సీ.ఈ.ఓ చందర్, డీ.ఆర్.డీ. దామోదర్ రెడ్డి, డీ.పీ.ఓ మురళి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మీరాబాయి.. బంగారం

గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఆదివారం జరిగిన మహిళల 48 కిలోల విభాగంలో సత్తా చాటిన మీరాబాయి అగ్రస్థానంలో పసిడి వెలుగులు విరజిమ్మింది. ఆసియా క్రీడలే తన అసలైన లక్ష్యమని, కామన్వెల్త్‌లో వందశాతం ప్రయత్నిస్తానో లేదోనని చెప్పిన ఆమె అందరి అంచనాలు అందుకుంటూ ఈ టోర్నీలో వరసగా మూడోసారి గోల్డ్‌మెడల్‌తో మురిసిపోయింది. కామన్‌వెల్త్ క్రీడల్లో వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. 2018, 2022లో పసిడి పతకం కొల్లగొట్టిన మీరాబాయి గ్లాస్గోలోనూ పట్టువదల్లేదు. ఫైనల్లో బరువులు ఎత్తిన భారత స్టార్ ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఇదివరకు 82 కిలోలతో కామన్వెల్త్‌లో రికార్డు నెలకొల్పిన మీరాబాయి..క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో తొలి ప్రయత్నంలో విఫలమైంది. రెండోసారి తడబడకుండా 82 కిలోలు, మూడో ప్రయత్నంలో 85 కిలోలు ఎత్తి సరికొత్త రికార్డు సాధించింది. అనంతరం 105 కిలోలను సైతం అవలీలగా ఎత్తిన మీరాబాయి పసిడి పతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. తద్వారా భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది.




# రజతంతో మెరిసిన రిషికాంత సింగ్

కామన్వెల్త్ క్రీడల్లో భారత్ ఖాతాలో మరో పతకం చేరింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో చనంబమ్ రిషికాంత సింగ్ రజతంతో మెరిశాడు. పురుషుల 60 కిలోల విభాగంలో సత్త చాటిన అతడు మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. కామన్వెల్త్ రికార్డు నెలకొల్పిన రిషికాంత సింగ్ పసిడి వేటలో వెనకబడి.. వెండి వెలుగులు విరజిమ్మాడు. మలేషియా వెయిట్‌లిఫ్టర్ మొహమద్ అనిక్ బిన్ కస్దాన్ స్వర్ణం ఎగరేసుకుపోయాడు. రిషికాంత్, మొహమూద్‌లు.. ఇద్దరూ విజయవంతంగా 121 కిలోలు ఎత్తడం ఈ క్రీడల చరిత్రలో ఇదే మొదటిసారి. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో ఆదివారం భారత్‌కు మరో పతకం వచ్చింది. 'కార్గిల్ విజయ్ దివస్' రోజున వెయిట్‌లిఫ్టర్ చనంబమ్ రిషికాంత సింగ్ సిల్వర్ మెడల్ కొల్లగొట్టాడు. ఆర్మీ స్పోర్ట్స్‌లో రాటుదేలిన అతడు ఫైనల్లో మలేషియా మొహమద్ అనిక్ బిన్ కస్దాన్‌తో పోటాపోటీగా 121 కిలోల బరువులు ఎత్తాడు. అయితే.. క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో మొహమూద్ మెరుగైన ప్రదర్శన చేయడంతో భారత స్టార్ వెండి పతకానికి పరిమితయ్యాడు. క్లీన్ అండ్ జెర్క్‌లో రిషికాంత 143 కిలోలు ఎత్తగా.. మలేషియా వెయిట్‌లిఫ్టర్ ఏకంగా 152 కిలోలు ఎత్తి పసిడి పతకం సాధించాడు. మొత్తంగా ఫైనల్లో రిషికాంత 264 కిలోలు, మొహమూద్ 273 కిలోల బరువులు ఎత్తి శభాష్ అనిపించుకున్నారు. వీరి తర్వాతి స్థానంలో నిలిచిన జోషువా మొబియా(కెన్యా) కాంస్యం సాధించాడు. మరోవిషయం.. 2022లో బర్మింగ్‌హమ్ ఆతిథ్యమిచ్చిన కామన్వెల్త్ క్రీడల్లో 55 కిలోల విభాగంలో పోటీపడిన రిషికాంత.. ఈసారి 60 కిలోల ఈవెంట్‌లో దేశం గర్వించే ప్రదర్శన చేశాడు.

# సినీ క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాఖపట్నంలోని వైఎస్ఆర్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 'ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్-2' పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సినీ నటులు శ్రీకాంత్, తరుణ్, సుధీర్ బాబు, ఓంకార్‌లతో పాటు బుల్లితెర నటులు, ప్రజాప్రతినిధులు, వైద్యులతో కూడిన మొత్తం ఆరు విభిన్న జట్లు ఈ టోర్నీలో తలపడుతున్నాయి. తొలిరోజే మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగడమే కాకుండా అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో శ్రీఇన్ఫో మిసైల్స్ జట్టు 21 పరుగుల తేడాతో ఆంధ్రా గవర్నమెంట్ లయన్స్ జట్టుపై ఘనవిజయం సాధించగా, రెండో పోరులో బుల్లితెర రేంజర్స్ జట్టు 5 పరుగుల ఉత్కంఠ తేడాతో ఆయుష్మాన్ అవెంజర్స్ జట్టును ఓడించింది. ఇక మూడో మ్యాచ్ టాలీవుడ్ థండర్స్, ఆంధ్రా పొలిటికల్ జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. ఈ టోర్నీకి నగరవాసులు, క్రీడాభిమానుల నుంచి అద్భుత స్పందన లభించింది. తమ అభిమాన నటులు, ప్రముఖులను మైదానంలో చూసేందుకు ప్రేక్షకులు పెద్దఎత్తున స్టేడియానికి తరలివచ్చారు.




# హార్దిక్ కోసం చెన్నై భారీ ఆఫర్

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్‌ను వీడనున్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయితే, ఈ మెగా ట్రేడింగ్ వ్యవహారంలో రెండు ఫ్రాంచైజీల మధ్య ఆసక్తికరమైన బేరసారాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. హార్దిక్‌ను వదులుకునేందుకు ముంబై ఇండియన్స్ భారీ ప్యాకేజీని డిమాండ్ చేస్తుండగా, చెన్నై అందుకు భిన్నమైన ప్రతిపాదనతో ముందుకొచ్చింది. 'హిందుస్థాన్ టైమ్స్' కథనం ప్రకారం.. హార్దిక్ పాండ్యాకు బదులుగా తమకు యువ సంచలనం ఆయుశ్ మాత్రేతో పాటు విధ్వంసకర ఆల్‌రౌండర్ శివమ్ దూబేను ఇవ్వాలని ముంబై ఇండియన్స్ కోరినట్లు సమాచారం. గత ఐపీఎల్ సీజన్‌లో దాదాపు 180 స్ట్రైక్ రేట్‌తో అదరగొట్టిన 19 ఏళ్ల మాత్రేను తమ జట్టు పునర్నిర్మాణంలో భాగంగా కీలక ఆటగాడిగా ముంబై భావిస్తోంది. అందుకే అతడిని ట్రేడింగ్‌లో చేర్చాలని పట్టుబడుతోంది. అయితే, భవిష్యత్ స్టార్‌గా ఎదుగుతాడని భావిస్తున్న ఆయుష్ మాత్రేను వదులుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ ఎంతమాత్రం సుముఖంగా లేదు. అతడిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ముంబైకి మరో ఆకర్షణీయమైన ఆఫర్‌ను ప్రతిపాదించింది. ఈ కౌంటర్ ఆఫర్‌లో భాగంగా శివమ్ దూబే, దక్షిణాఫ్రికా డైనమిక్ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌లతో పాటు అదనంగా రూ.10 కోట్ల నగదును ముంబైకి ఇచ్చేందుకు సీఎస్‌కే సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే ముంబై ఇండియన్స్‌కు సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రయోజనం చేకూరవచ్చు. పేస్ బౌలింగ్ చేయగల భారత మిడిల్ ఆర్డర్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ చాలా అరుదైన ఆటగాడు. అయినప్పటికీ ఐపీఎల్ 2026లో అతను కేవలం 206 పరుగులు చేసి, 4 వికెట్లు మాత్రమే తీయడంతో అతని ఇటీవలి ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం ఒకవైపు తమ యువ ప్రతిభను కాపాడుకోవాలని చెన్నై, మరోవైపు అత్యధిక ప్రయోజనం పొందాలని ముంబై పట్టుబట్టడంతో ఈ ట్రేడింగ్ చర్చలు ప్రతిష్టంభనలో పడ్డాయి. ఈ రెండు జట్ల మధ్య ఒప్పందం కుదరకపోతే పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) వంటి ఇతర ఫ్రాంచైజీలు హార్దిక్‌ను దక్కించుకునేందుకు పోటీలో నిలిచే అవకాశం ఉంది.




# టీమిండియా క్లీన్ స్వీప్

## మూడో టీ20 కూడా మనదే

జింబాబ్వే పర్యటనలో యువకులతో కూడిన భారత జట్టు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3–0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఆదివారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఆఖరిదైన మూడో టీ20లో టీమిండియా 35 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (81) ఆకాశమే హద్దుగా చెలరేగగా, బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ (3/29) తన పేస్‌తో ప్రత్యర్థిని కట్టడి చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (2) విఫలమైనా, మరో యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 81 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు. అతనికి ఇషాన్ కిషన్ (29), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (27) నుంచి మంచి సహకారం లభించింది. చివర్లో రింకూ సింగ్ (14 బంతుల్లో 25) తనదైన శైలిలో మెరుపులు మెరిపించడంతో భారత్ భారీ స్కోరును నమోదు చేసింది. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 193 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. భారత బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ బెన్నెట్‌ను తొలి బంతికే మయాంక్ యాదవ్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత యశ్ ఠాకూర్ ఒకే ఓవర్లో డియాన్ మైయర్స్ (19), కెప్టెన్ సికిందర్ రజా (0)లను ఔట్ చేసి జింబాబ్వేను కోలుకోలేని దెబ్బతీశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, రియాన్ బర్ల్ (43 బంతుల్లో 54 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అతనికి వెస్లీ మధెవెరే (28) కాసేపు సహకరించినా, అది ఓటమి అంతరాన్ని తగ్గించడానికే సరిపోయింది. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ మూడు వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించాడు. యశ్ ఠాకూర్ రెండు వికెట్లు తీయగా, అశోక్ శర్మ, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు.

# ముస్లింల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన "ముస్లింల హక్కుల పరిరక్షణపై న్యూఢిల్లీ డిక్లరేషన్" విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ముస్లింలతో పాటు ఇతర బలహీన వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, ఓటరు హక్కుల రక్షణ వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితాల సవరణ ( ాx=) ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేసిన పలువురు నాయకులు, ఈ ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కు రక్షించబడేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన ఓటర్ల హక్కులు ఎలాంటి అన్యాయానికి గురికాకుండా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

**మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడి హక్కులను కాపాడటం ప్రతి ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క బాధ్యత అని ఆయన అన్నారు. రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని పరిరక్షించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో జమ్మూ ఒ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ, మాజీ రాజ్యసభ సభ్యుడు మహమ్మద్ అదీబ్, మాజీ కేంద్ర విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌తో పాటు పలువురు ప్రముఖులు, మేధావులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు ముస్లిం సమాజ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.






## షాద్‌నగర్ యువ శాస్త్రవేత్తకు దేశవ్యాప్తంగా ప్రశంసలు

**విక్రమ్-1 రాకెట్ విజయానికి నావిగేషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో నిఖిల్ మద్దూరి కీలక పాత్ర**




**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ జులై 26**

: భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రాత్మక విజయంగా నిలిచిన స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ విజయవంతమైన ప్రయోగంలో షాద్‌నగర్‌కు చెందిన యువ ఏరోస్పేస్ శాస్త్రవేత్త నిఖిల్ మద్దూరి కీలక పాత్ర పోషించారు. విక్రమ్-1 మిషన్‌కు అవసరమైన నావిగేషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ఆయన విశేష కృషి చేశారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్ పూర్తి చేసిన నిఖిల్, జర్మనీ మరియు స్వీడన్ విశ్వవిద్యాలయాల్లో స్పేస్‌మాస్టర్ కోర్సు పూర్తి చేసి డబుల్ మాస్టర్స్ డిగ్రీలు పొందారు. గతంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ూణూ)లో తేజస్ యుద్ధ విమానాల అభివృద్ధి ప్రాజెక్టుల్లో పనిచేసిన ఆయన, ప్రస్తుతం స్కైరూట్ ఏరోస్పేస్‌లో జీఎన్‌సీ (Guidance, Navigation & Control) ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు. అంతరిక్ష శాస్త్రవేత్తగా దేశానికి సేవలందిస్తూనే, చిత్రలేఖనంలోనూ తన ప్రతిభను చాటుతున్న నిఖిల్ మద్దూరి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు.

# నవాబుపేట్ బూత్ నంబర్ 14 లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 98% పూర్తి




## బి ఎల్ ఓ. బి ఎల్ ఎ గ్రామ కార్యదర్శి లను అభినందించిన మండల అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబు పేట్ లో బూత్ నంబర్ 14 లో ఓటర్ జాబితా ప్రక్రియ ఎస్ఆర్ఐ 98 శాతం పూర్తి చేసిన బిఎల్ఓ సత్యనారాయణ ను బి ఎల్ ఏ గ్రామ కార్యదర్శిలకు అభినందన తెలియజేశారు. నవాబుపేట్ మండలంలో హోటల్ జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఆర్ఐ ప్రక్రియను 98% మేర విజయవంతంగా పూర్తి చేసి మిగితా రెండు శాతాన్ని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను 98 శాతం మేర విజయవంతంగా పూర్తి చేసి బూతులు లెవెల్ అధికారులు( బి ఎల్ వో లు) బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఎ లు) గ్రామ కార్యదర్శులు ఈ ప్రక్రియలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో మిగిలిన ఎస్సై ఆర్ ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రతి ఓటర్ తమ పేరును ఓటర్ జాబితాలో సక్రమంగా ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కొండలు యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా పూర్తిగా వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సరిచూసుకొని అవకతవకలు ఏమైనా ఉంటే మార్పులు చేర్పులు వెంటనే చేయించుకోవాలని సూచించారు. వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ ఒక్కసారి ఓటు హక్కు కోల్పోతే తిరిగి పొందేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అందువల్ల ప్రతి ఒక్కరు ఇప్పుడే ఓటర్లు జాబితాలో తన వివరాలను సవరించుకొని అవసరమైతే వెంటనే సవరణ చేసుకోవాలని అన్నారు అలాగే మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో బిఎల్ఓ బిఎల్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సందేహాలు నివృత్తి చేయడంతో పాటు సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని ప్రతి అర్హుడైన ఓటరు తన హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి గ్రామ సర్పంచ్. దాన నర్సింలు, వట్టి మీనాపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎల్లకొండ ఉప్ప సర్పంచ్ పెంటని రామ్ చందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డ గుండు పోగుల ఎర్రగుంటప్ప మృతి తీరని లోటు -- ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్



**ఎమ్మిగనూరు జూలై 26 నీలగిరి వార్త**

మంత్రాలయం: చిలకలడోన గ్రామానికి చెందిన దళిత బిడ్డ, ప్రస్తుతం ఎమ్మిగనూరులో నివాసం ఉంటున్న గుండు పోగుల ఎర్రగుంటప్ప ఆకస్మిక మరణం తీవ్ర విషాదాన్ని నింపిందని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎర్రగుంటప్ప మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలకు, దళిత సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. తన కుమారుడు మోషకు ఆయన నిరాడంబరలి జీవనం, స్నేహపూర్వక స్వభావం, సమాజంతో కలిసిమెలిసి ఉండే తత్వం అందరికీ ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు ఎర్రగుంటప్ప ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం, ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ఏపీ ఎమ్మార్పీఎస్ ఎల్లవేళల అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఎర్రగుంటప్ప మృతికి ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, జీ. రాజు, జి. సంసోను, హెచ్చెఎల్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, ఎర్రగుంటప్ప పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

## 14వ వార్డులో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డులో నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించే ఇలాంటి పండుగలు మన సంస్కృతిని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ రామ్ శెట్టి హర్షిత, కాలనీవాసులు మహిళలు, పాల్గొన్నారు.

## దొమ్మేరులో ఘనంగా ఆంధ్ర తెలంగాణ రాధా రంగ మిత్రమండలి 5వ వార్షికోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**





కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలోని అమ్మానాన్న కళ్యాణ మండపంలో ఆంధ్ర తెలంగాణ రాధా రంగ మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రాధా రంగా తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొమ్మన మణిబాబు ఆధ్వర్యంలో, నిర్వహించబడిన

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వంగవీటి మోహనరంగా మనవడు వంగవీటి మోహనరంగా మరియు ఆంధ్ర తెలంగాణ రాధా రంగ మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాళ్ల పాలెం బుజ్జి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో భాగంగా వంగవీటి మోహనరంగా మనవడు మోహనరంగా రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాళ్ల పాలెం బుజ్జి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్ర తెలంగాణ రాధా రంగ మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వంగవీటి రాజకీయ రంగ ప్రవేశం, ఆయన అనుసరించిన ఆదర్శవంతమైన సిద్ధాంతాలు, పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వంగవీటి రాజకీయ ప్రస్థానం గురించి ప్రత్యేకంగా ప్రసంగించారు. నేటి యువత వంగవీటి రాజకీయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

అనంతరం వంగవీటి మోహనరంగా మనవడు మోహనరంగా మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగా ఆశయాలు, ప్రజల పట్ల ఆయన చూపిన నిస్వార్థ ప్రేమను కొనియాడారు. రంగా చూపిన బాటలో నడుస్తూ, కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు సేవ చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ట్రస్ట్ ద్వారా యువత చేపడుతున్న రక్తదాన శిబిరాలు మరియు సేవా కార్యక్రమాలను అభినందించారు.

## మెగా ఫోర్స్ కో-జాయింట్ కన్వీనర్‌గా యు.ఎం. భరత్ సాగర్ నియామకం

**ఎమ్మిగనూరు జూలై 26 నీలగిరి వార్త**




కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన యువ నాయకుడు యు.ఎం. భరత్ సాగర్ మెగా ఫోర్స్ కర్నూలు జిల్లా కో-జాయింట్ కన్వీనర్‌గా నియమితులవడం పట్ల మెగా అభిమానులు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ నియామకం జిల్లాలోని మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా భరత్ సాగర్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించడం గర్వకారణమని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి మెగా అభిమానికి సమాన ప్రాధాన్యం కల్పిస్తూ, ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

మెగా అభిమానుల ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణ, సామాజిక బాధ్యతల నిర్వహణలో మెగా ఫోర్స్‌ను మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. అభిమానుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

తనకు ఈ విలువైన అవకాశాన్ని కల్పించి బాధ్యతలు అప్పగించిన మెగా ప్రొడ్యూసర్ కొణిదెల సుస్మితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తానని భరత్ సాగర్ స్పష్టం చేశారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు ప్రాంత మెగా అభిమానులు భరత్ సాగర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో మెగా ఫోర్స్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## భారత సైనికుల త్యాగమే దేశానికి రక్ష


**విజయ్ దివస్ సందర్భంగా సైనికులకు సన్మానం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల వీరోచిత పోరాటం వల్లనే దేశానికి విజయం సాధించడం జరిగిందని ఈ దేశంలోని ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం నిరంతరాయంగా పాటుపడుతున్న భారత సైనికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణం పోసి త్యాగానికి కూడా వెనకాడని వ్యక్తులే భారత సైనికులని ఆ సైనికుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ దేశం కోసం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో పనిచేస్తున్న సైనికులు బండి ప్రభాకర్, మొతాజి బాలకిషన్, రిటైర్డ్ మిలటరీ సైనికులు షేక్ గౌస్ ఉద్దీన్, ఏదుల్లా రంజిత్ రెడ్డి లను సన్మానించడం జరిగింది. దేశ యువత సైన్యంలో పనిచేయడానికి ముందుకు రావాలని, ఈ దేశం కోసం ఎందరో సైనికులు ప్రాణాలను అర్పించారని వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. కార్గిల్ యుద్ధం 527 మంది వారి ప్రాణాలను దేశం కోసం అర్పించారని వారు త్యాగం మరువలేనిదని అన్నారు.

## నిరంతరం సరికొత్త శిఖరాలకు..

దిల్లీ: రక్షణరంగ ఉత్పత్తుల తయారీ, వాటి ఎగుమతులు, వివిధ దేశాలతో రాజకీయ సహకారం.. ఇలా అన్నింటా మన దేశం నిరంతరం సరికొత్త శిఖరాలకు చేరుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం భారత నౌకాదళంలో ప్రవేశించిన ఐఎన్ఎస్ మహేంద్రగిరి రూపకల్పన దేశీయంగానే జరిగిందని, ఆత్మనిర్భర భారత్ బలం పెరుగుతుందని చెప్పడానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. సాహో సైనికా!; 'కొన్ని ప్రత్యేక రోజుల్ని గుర్తుపెట్టుకునేందుకు క్యాలెండర్ చూడాల్సిన పని ఉండదు. అందులో కార్గిల్ విజయ్ దివస్ ఒకటి.



# మా అబ్బాయిని ఆదరించండి

## మహేశ్ బాబు

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో వెండితెరకు పరిచయం అవుతున్న వేళ, సూపర్ స్టార్ మహేశ్ బాబు తన పూర్తి మద్దతు ప్రకటించారు. తన అన్నయ్య రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ హీరోగా నటిస్తున్న 'శ్రీనివాస మంగాపురం' సినిమా కోసం మహేశ్ ఒక ప్రత్యేక వీడియోను తన సోషల్ మీడియాలో విడుదల చేశారు. తన అబ్బాయ్ జయకృష్ణను ఆశీర్వదించాలని ఆయన అభిమానులను కోరారు. ఈ వీడియోలో మహేశ్ బాబు మాట్లాడుతూ.. "మా అన్నయ్య అబ్బాయి జయకృష్ణ నటుడిగా పరిచయం అవుతుండటం చాలా ఆనందంగా ఉంది. మా కుటుంబమంతా ఎంతో ఎగ్జైటింగ్ గా ఎదురుచూస్తోంది. సినిమా టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ బాగున్నాయి. జయకృష్ణ, రాషా థడానీ జంట చూడముచ్చటగా ఉంది. వారిని అందంగా చూపించిన దర్శకుడు అజయ్ భూపతికి నా అభినందనలు" అని అన్నారు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని మహేశ్ పంచుకున్నారు. "ఈ సినిమా జులై 30న విడుదలవుతోంది. అదే రోజు నా మొదటి సినిమా 'రాజకుమారుడు' కూడా విడుదలైంది. నిర్మాత అశ్వినీదత్ గారే ఈ డేట్ ప్లాన్ చేసి ఉంటారని అనుకుంటున్నాను. వైజయంతి సంస్థ నుంచి నేను, రామ్ చరణ్, అల్లు అర్జున్ వచ్చాం. ఇప్పుడు జయకృష్ణ, రాషా కూడా అదే బ్యానర్ నుంచి వస్తున్నారు. ఇది వాళ్ల అదృష్టం. మా నాన్నగారి అభిమానులు, నా అభిమానులు జయకృష్ణ, రాషాలను ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని మహేశ్ తెలిపారు.



# త్వరలో రజనీకాంత్ బయోపిక్?

భారతీయ సినిమా గర్వించదగ్గ నటుల్లో ఒకరైన సూపర్ స్టార్ రజనీకాంత్ జీవితం ఓ స్ఫూర్తిదాయక ప్రయాణం. బెంగుళూరులో ఒక సాధారణ బస్ కండక్టర్‌గా జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. దశాబ్దాలుగా కోట్లాది మందికి ప్రేరణగా నిలుస్తున్న ఆయన జీవిత కథ త్వరలో సినిమాగా రానుందనే వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. కొంతకాలంగా రజనీకాంత్ తన ఆత్మకథ (ఆటోబయోగ్రఫీ) రాస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా, ఇప్పుడు దానిని బయోపిక్‌గా తెరకెక్కించే అవకాశాలు ఉన్నాయని కొత్త నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజా మీడియా కథనాల ప్రకారం.. రజనీకాంత్ తన ఆత్మకథను సినిమాగా మార్చే విషయంపై సన్నిహితులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మకథలో ఆయన జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలు, వృత్తిపరమైన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, మరపురాని క్షణాలను సమగ్రంగా పొందుపరచనున్నారని సమాచారం. ఈ పుస్తకాన్ని బయోపిక్‌గా తీస్తే ఎలా ఉంటుందనే దానిపై చర్చలు జరుగుతున్నప్పటికీ, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వార్త కోలీవుడ్‌లో జోరుగా ప్రచారంలో ఉంది. గతంలో రజనీకాంత్ కుమార్తె సౌందర్య కూడా తన తండ్రి ఆత్మకథ రాస్తున్న విషయాన్ని ధ్రువీకరించారు. "కష్టపడి తనకంటూ ఒక మార్గాన్ని సృష్టించుకున్న మా తలైవా, బెంగుళూరులో బస్ కండక్టర్‌గా తన పోరాటాల నుంచి కోలీవుడ్‌లో సూపర్‌స్టార్‌గా ఎదిగే వరకు తన జీవిత చరిత్రను రాయడం ప్రారంభించారు" అని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ పుస్తకం ఆయన జీవితం, కెరీర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తుందని, ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుందని సౌందర్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో రజనీకాంత్ తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఎన్నో అద్భుతమైన చిత్రాల్లో నటించారు. భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్, పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే వంటి అత్యున్నత పురస్కారాలతో సత్కరించింది. ప్రస్తుతం ఆయన నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో పాటు అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో 'ధర్మాన్' అనే మరో చిత్రంలో కూడా ఆయన నటిస్తున్నారు.

# చిట్టిబాబుగా వెంకటేశ్




విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త చిత్రం నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47- ఏకే 47' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకీ పోషిస్తున్న పాత్ర పేరును మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఈ సినిమాలో ఆయన 'చిట్టి బాబు' అనే పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. రేపటి నుంచి సినిమాలోని ఒక్కో పాత్రను పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా వెంకటేశ్‌ను చిట్టి బాబుగా, హీరోయిన్ శ్రీనిధి శెట్టిని స్వర్ణగా, ఇతర నటులు యువీన పార్థవిని సంపూర్ణగా, రాజా ప్రజ్వల్‌ను సర్వగా పరిచయం చేయనున్నట్లు పేర్కొంది. ఇటీవలే నటుడు నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన ఈ సినిమాలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా పకటించింది. దీనికి సంబంధించి ఓ ప్రత్యేక పోస్టర్‌ను కూడా విడుదల చేయగా, అందులో ఆయన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది.







# 'టాక్సిక్' కౌంట్‌డౌన్.. పోస్టర్ రిలీజ్

'కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన రాకింగ్ స్టార్ యశ్, తన తదుపరి చిత్రం 'టాక్సిక్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సినిమా విడుదలకు సరిగ్గా నెల రోజుల సమయం ఉన్న నేపథ్యంలో, చిత్ర బృందం యశ్ ఇంటెన్స్ లుక్‌తో కూడిన ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా విడుదలైన ఈ పోస్టర్‌లో యశ్ స్టైలిష్‌గా, అంతే క్రూరంగా కనిపిస్తున్నారు. రక్తంతో తడిసిన చేతులతో, ప్రశాంతంగా సిగరెట్ కాలుస్తూ ఇంటెన్స్ లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. ఈ లుక్ సినిమాలోని హింసాత్మక ప్రపంచాన్ని సూచిస్తున్నప్పటికీ, కథపై ఎలాంటి క్లారిటీ ఇవ్వకుండా ఉత్కంఠను పెంచుతోంది. "అతని చేతులకు రక్తం అంటింది" అనే క్యాప్షన్‌తో మేకర్స్ ఈ పోస్టర్‌ను పంచుకున్నారు. 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్‌తో కలిసి ఆమె ఈ కథను రాయడం విశేషం. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో రూపొందించి, పలు భారతీయ భాషల్లోకి డబ్ చేయనున్నారు. యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హుమా ఖురేషి వంటి భారీ తారాగణం నటిస్తోంది. కేజీఎఫ్ సిరీస్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'టాక్సిక్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. ఈ చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# బల్కంపేట ఎల్లమ్మకు 'అగధ' టీం బోనం

ప్రముఖ దర్శకనిర్మాత ఎం.ఎస్. రాజు రూపొందిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'అగధ'. డివైన్ మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను చిత్ర బృందం వినూత్నంగా ప్రారంభించింది. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బల్కంపేట ఎల్లమ్మ-పోచమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో ఆదివారం 'అగధ' ప్రచార జాతరకు శ్రీకారం చుట్టింది. ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా భారీ విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఇవాళ చిత్ర యూనిట్ సభ్యులు బల్కంపేట ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కథానాయిక కామాక్షి భాస్కర్ల సంప్రదాయబద్ధంగా అలంకరించుకుని, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎం.ఎస్. రాజు, నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు, సమర్పకులు అజయ్ కేఆర్, హీరో శ్రవణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్.వి.ఎన్. సుబ్బరాజు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు మాట్లాడుతూ, "దేవి' చిత్రం సృష్టించిన చరిత్ర లాంటి వైబ్స్ ఇప్పుడు 'అగధ' విషయంలోనూ కనిపిస్తున్నాయి. పోస్టర్, టీజర్‌తోనే సినిమాపై అంచనాలు పెరిగాయి.